PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 18-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 137 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## కోనసీమలో వైభవంగా ప్రభల ఉత్సవం ప్రారంభం



అంబాజీపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షంచేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగిస్తున్నారు. పేజి 2లో ▶

# తెలంగాణ అభివృద్ధి కోసం

## మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా: రేవంత్‌రెడ్డి



- నిధుల కేటాయింపు: పాలమూరు జిల్లాతో సమానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.
- విద్య మరియు పరిశ్రమలు: బాసర ట్రిపుల్ ఐటీని యూనివర్సిటీగా మారుస్తామని, అలాగే జిల్లాకు 'ఎయిర్ బస్ల ప్రాజెక్టును తీసుకువస్తామని ప్రకటించారు.
- ఎయిర్‌పోర్టు నిర్మాణం: విమానాశ్రయం కోసం 10 వేల ఎకరాల భూమిని సేకరించాలని, దాని ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని తెలిపారు.
- సాగునీటి ప్రాజెక్టు: తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి, ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు.

నిర్మల్: పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

"నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ. జల్, జంగల్, జీమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. పేజి 2లో

## ధరణి, భూ భారతి

### కుంభకోణంలో 15 మంది అరెస్టు



వరంగల్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. "ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయి. పేజి 2లో

# ఎన్నికలప్పుడే కాదు..

## ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తాం: మంత్రి పొంగులేటి

- ప్రజల కోసం అండగా: ఎన్నికల సమయంలోనే కాకుండా, ప్రజలు ఎప్పుడు కష్టాల్లో ఉన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటన: ఈ నెల 18న (ఆదివారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు.
- అభివృద్ధి పనులు: పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారు.



2లో

## 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి..

### సాయంత్రం కీలక ప్రకటన: మంత్రి లోకేశ్



అమరావతి: గ్రీన్ ఎనర్జీలో ఏపీ గ్లోబల్ హబ్‌గా మారనుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కాకినాడ నుంచి జర్మనీ, సింగపూర్, జపాన్‌కు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 8 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. దీనిపై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కీలక ప్రకటన చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత,

- కుటుంబ సభ్యుతలతో కలసి గ్రామం సందర్శన
- వారి యోగక్షేములు తెలుసుకుని కలసి భోజనం
- మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు



గిరిజన గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి పర్యటించిన మంత్రి అనిత అక్కడి వరితో కలసి ఆడిపాడారు. వారితో కలసి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియాడారు. పేజి 2లో ▶

## వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- బండ్లు కట్టి స్వామిని దర్శించుకున్న ప్రజలు
- పలువురు మంత్రులు రాక..భారీ బందోబస్తు ఏర్పాటు



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి కోర మీసాలు సమర్పించుకున్నారు. తమ గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోశారు. పేజి 2లో ▶

# హైదరాబాద్ మెట్రో రెండో దశ..

- మెట్రో మొదటి దశ స్వాధీనం: మెట్రో మొదటి దశను LT సంస్థ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సూచించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.
- కేంద్రం స్పష్టత: మెట్రో మొదటి దశకు సంబంధించిన ఒప్పందాలు, లావాదేవీలు పూర్తయిన తర్వాతే రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.
- రెండో దశకు అంగీకారం: హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.



2లో

# సంపాదకీయం

## మృదుశక్తి మహిమను కోల్పోతున్నామా

ప్రపంచవ్యాప్తంగా మతాల మంచిచెడుల గురించి మాట్లాడటం ఇప్పుడు తగ్గిపోతోంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! మత భావాలను రెచ్చగొట్టి, వాటికి అనుగుణంగా జనసమీకరణలు చేసే రాజకీయాలు చాలా దేశాల్లో పెరుగుతున్నాయి. అవి ఎంతగా పెరుగుతుంటే అంతగా మతాల మంచిచెడులపై సద్విమర్శలూ, సద్వివేచనలూ తగ్గిపోతున్నాయి. మత ఆధారిత రాజకీయాల్లో ఏదో విధంగా ఎదుటి మతాలను దుమ్మెత్తిపోయటం, చిన్నబుచ్చటం, వాటిపై విద్వేషభావాలను పెంచటం, కొందరు చేసిన తప్పులకు ఆ మతాలను అనుసరించే వారందరూ బాధ్యులే అన్నట్లుగా వ్యవహరించటం సాధారణంగా కనపడుతుంది. అందుకే మతాల గొప్పలు, వారసత్వాల ఆసరాతో రాజకీయంగా బలాన్ని పెంచుకునేందుకు పావులను కదపటం వల్ల అన్నిచోట్లా బలి అవుతున్నదీ మూల్యాన్ని చెల్లిస్తున్నదీ సమిధలవుతున్నదీ సాధారణ పౌరులే. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కనపడే చిత్రం అదే. ప్రతిరోజూ హిందువులపై దాడులు, హత్యల వార్తలు వస్తూనే ఉన్నాయి. రాజ్యాన్ని ఇస్లామీకరిస్తామనీ, చట్టాలన్నిటినీ షరియా, హాదిత్‌లకు అనుగుణంగా మార్చేస్తామనీ చెప్పే జమాత్‌--ఇ--ఇస్లామీ లాంటి సంస్థలు బంగ్లాదేశ్‌లో అధికారం కోసం తహతహలాడుతున్నాయి. ప్రతి రాజకీయ సంక్షోభాన్ని.. కొన్నిమెట్లు పైకెక్కేలా ఉపయోగించుకోవటంలో మతతత్వ సంస్థలు ఎప్పుడూ ముందుంటూనే ఉన్నాయి. జనాగ్రహ వెల్లువలో షేక్‌హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత మతతత్వ సంస్థల, పార్టీల రాజకీయ చురుకుదనం బాగా పెరిగింది. అచ్చమైన, స్వచ్ఛమైన ఇస్లామిక్ పాలన తీసుకొస్తామనే నినాదాలు తప్ప జనజీవితాలను గణనీయంగా మార్చే ఆర్థిక విధానాలు మతతత్వ సంస్థలకు సహజంగానే ఉండవు. వాటికి కావాల్సిందల్లా ఒక మతం ప్రజలను నిత్యం శత్రువులా పరిగణించే రాజకీయాలు మాత్రమే. అక్కడి హిందువులందరినీ భారత అనుకూలురుగా, ఏజెంట్లుగా, ఇస్లాం వ్యతిరేకులుగా ఆరోపణలూ చేస్తూ దాడులకు పాల్పడుతూ మతప్రాతిపదికన ప్రజల్లో బలాన్ని పెంచుకోవటం వాటికి అవసరం. అందుకోసం చేసే మూకదాడులూ, దేవాలయాల విధ్వంసాలూ వారి దృష్టిలో నేరచర్యలు కావు. మతంతో సంబంధంలేని పౌరహక్కులకు వాటి దృష్టిలో ఎటువంటి విలువా లేదు. మతాతీతంగా అందరికీ వర్తించే పౌరహక్కుల భావనకు ఆ సంస్థలు వ్యతిరేకం. వచ్చేనెలలో ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి మతతత్వ విద్వేషాలు మరింతగా రెచ్చగొడుతున్నారు. బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), నిన్నమొన్నటి వరకూ అధికారాన్ని చలాయించిన అవామీలీగ్ పార్టీ సమయానుకూలంగా మతతత్వ పార్టీలు, సంస్థల అండదండలను అందిపుచ్చుకున్నవే. ఈ రెండు ప్రధానపార్టీలు మతతత్వంతో అంటకాగకపోతే పరిస్థితి కాస్త భిన్నంగా ఉండేది. కానీ ఇప్పుడు దాన్ని వదులుకునే రీతిలో ఆ పార్టీల్లేవు. ప్రభుత్వానికీ, పాలనకూ ఇస్లాం విధానాలనే ఆలంబన చేసుకుంటామనీ రెండుపార్టీలూ ఎప్పుడో స్పష్టం చేశాయి.

బంగ్లాదేశ్ ఏర్పడిన తొలినాళ్లలో రూపొందిన రాజ్యాంగంలో లౌకికవాదాన్ని పాలనకు మూలస్తంభంగా పేర్కొన్నారు. మతం ఆధారంగా నడిచే పార్టీలనూ నిషేధించారు. సోషలిజాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగానూ పరిగణించారు. లౌకిక, సామ్యవాద పదాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించాలని డిమాండు చేసే వారికి ఈ సంగతి తెలియకపోవచ్చు. తెలిసినా అప్రియసత్యాలను ప్రస్తావించటం ఇష్టమూ ఉండకపోవచ్చు. మనకంటే ముందుగానే (1972లో) వాటిని బంగ్లాదేశ్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అధికారాన్ని పదిలం చేసుకోటానికి రాజకీయ కారణాలతో లౌకికవాదం నుంచి వైదొలగటమే బంగ్లాదేశ్‌లో ఇప్పుడు నెలకొన్న విద్వేష వాతావరణానికి ఒక ప్రధానకారణం. భారత్‌కు అనుకూలంగా వ్యవహరించినంత మాత్రాన అవామీలీగ్ లౌకికపార్టీ అయిపోదు. అవసరాన్ని బట్టి జమాత్--ఇ--ఇస్లామీతో జట్టుకట్టిన చరిత్ర ఆ పార్టీకి ఉంది. లౌకికవాదాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగా 1977లో మిలటరీ పాలకులు తొలగించారు. అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం, భక్తి ఉందనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. ఇక 1988లో ఇస్లాంని రాజ్యమతంగా అధికారికంగా ప్రకటించారు. షేక్ హసీనా 1996లో తొలిసారి అధికారంలోకి వచ్చినా వాటిని తీసివేయటానికి ప్రయత్నించలేదు. 2011లో భారీ మెజారిటీతో ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన తర్వాత లౌకికవాద పదాన్ని మళ్లీ రాజ్యాంగంలో చేర్చినా రాజ్యమతంగా ఇస్లాం అనేదాన్నీ, పీఠికలో ప్రవేశపెట్టిన అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం--భక్తి లాంటి వ్యక్తీకరణలను అలాగే ఉంచేశారు. 2014 మార్చి 23న షేక్‌హసీనా చేసిన కీలక ప్రకటనతో బంగ్లాదేశ్ లౌకికవాదం వైపు మొగ్గే అవకాశం దాదాపుగా ముగిసిపోయింది. మహమ్మద్ ప్రవక్త మదీనాలో చేసిన చివరి ప్రసంగం ఆధారంగానే బంగ్లాదేశ్ పాలన ఉంటుందనీ, ఖురాన్--సున్నత్‌లకు భిన్నంగా ఎలాంటి చట్టమూ దేశంలో రాదనీ హసీనా స్పష్టంచేశారు. లౌకికవాదాన్ని పాలనకు మౌలికసూత్రంగా పేర్కొంటూ రాజ్యాంగాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిన (1972 నవంబర్ 4) అవామీలీగ్ మతానికి రాజకీయంగా పెద్దపీటవేయటం బంగ్లాదేశ్‌కు చెడ్డమలుపుగానే చెప్పుకోవాలి. దాన్నుంచి వెనక్కివెళ్లే కొత్త రాజకీయాలు ఇప్పుడక్కడ కనుచూపు మేరలో కూడా లేవు.

బంగ్లాదేశ్‌లో మూకదాడులు, మతప్రేరిత హత్యలు ఘోరమైనవి, హేయమైనవి, మానవతా దృక్పథనికి వ్యతిరేకమైనవి. అయినా వాటిని ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, లౌకికవాదానికి నిబద్ధమైన దేశంగా బలంగా ఖండించలేని నైతిక సందిగ్ధతలో భారత్ ఉండిపోతున్న పరిస్థితే కనపడుతుంది. హిందూ మతాభిమాన ఉద్వేగాలతో సామాజిక మాధ్యమాల్లో ఖండనలు తీవ్రంగానే వెలువడుతున్నాయి. కానీ విశ్వమానవ పౌరహక్కుల దృష్టితో చూస్తే అవి పరిమితమైనవి, పాక్షికమైనవి. మత ఆలోచనలకు అతీతంగా ఆధునిక నాగరికత అందించిన పౌరహక్కుల పరిధి చాలా విశాలమైంది. ఆ పౌరహక్కుల స్పృహ లోతుగా మన హృదయాల్లో, మనసుల్లో పాదుకుంటే అన్నిరకాల మతవిద్వేష దాడులపై ఆగ్రహం కలుగుతుంది. ఆవేశం పెల్లుబికుతుంది. వివేచనతో కూడిన ఆచరణను పురిగొల్పుతుంది. బయటే కాదు దేశంలోపలా పెట్రేగుతున్న విద్వేషాలకు ఎదురొడ్డి నిలబడగలిగితేనే ఆ పౌరహక్కులకు సార్థకత ఉంటుంది. అలా చేయలేనప్పుడు మనకు నైతికశక్తి కొరత ఏర్పడుతుంది. బంగ్లాదేశ్‌లోని అకృత్యాలపై బలహీన గొంతులకు కారణం ఆ కొరతే!బంగ్లాదేశ్ హిందువులు ఇప్పుడు అన్నివైపుల నుంచీ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఇస్లాం రాజ్యమతం అయిన తర్వాత, చట్టాలన్నిటికి ఆ మత సిద్ధాంతాలు, పద్ధతులు ప్రాతిపదికలవుతాయని ప్రకటించిన తర్వాత తమ అస్తిత్వాలు

# వైబవంగా కొత్తకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి



వీరభద్రుని సన్నిధిలో కోడె ప్రదక్షిణ చేశారు. గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ కట్టారు. భక్తులు అధికం కావడంతో శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు సైతం కిక్కిరిసిపోయాయి. జాతరలోని దుకాణాలు, రంగులరాట్నం, సర్కస్ తదితర షాపులన్నీ రద్దీగా మారాయి. జాతరలో భక్తుల సౌకర్యార్థం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు వాటిల్లకుండా ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు పూర్తి సదుపాయాలు కల్పించారు. మకర సంక్రాంతి పర్వదినం

గురువారం అర్ధరాత్రి ఆనవాయితీ ప్రకారం వరంగల్ జిల్లా వేలేరు కు చెందిన యాదవులు డబ్బు చప్పుళ్ళు, శివసత్తులు నృత్యాల మధ్య మేకల బండితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎడ్లబండ్లతో వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి గుట్టపైన కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆత్మలింగం ఆలయంలో దివ్యాలంకరణ పూజలు జరిగాయి. గుట్టపైకి వెళ్ళిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్టపైకి వెళ్లి ప్రకృతి రమణీయతను వీక్షించేందుకు యువత పోటీపడ్డారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర లోని అతని ఇంటి నుంచి కొత్త కొండకు ఎడ్ల బండి రథం మకర సంక్రాంతి రోజున వెళ్లడం అనవాయతీగా వస్తుంది. ఈ ఏడాది సైతం ఎడ్ల బండి రథాన్ని అందంగా అలంకరించారు. శివ సత్తుల నృత్యాలు, మహిళల కోలాటాల నడుమ ఎడ్ల బండి రథాన్ని కొత్తకొండకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా సాగనంపారు. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అనే చందంగా కొత్తపల్లి నుంచి కొత్తకొండకు వెళ్లిన ఎడ్లబండ్లు రథాలను తలపించాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది సైతం సుమారు 72 వరకు ఎడ్లబండ్లను బంతిపూలతో వివిధ రంగులతో అందంగా అలంకరించి రథాలుగాతీర్చిదిద్దారు. కొత్తకొండ వరకు సాగిన ఎడ్ల బండి రథాలను తిలకించేందుకు ప్రజలు దారి వెంట బారులు తీరారు. హిందూ, ముస్లిం అనే భేదం లేకుండా ఎడ్ల బండ్లతో వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు వారికి శేష వస్త్రాలు సమర్పించి స్వామి వారి మెమెంటోను ప్రధానం చేశారు. అంతకుముందు త్రిశూల చౌరస్తాను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ ఆలయ అభివృద్ధిలో భాగంగా మాడ వీధులు, ఇతరత్ర అభివృద్ధి పనులకోసం రూ. 70 కోట్లు నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండి మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు. దీంతోపాటు జాతరలో అగ్నిమాపక సిబ్బంది సైతం అందుబాటులో ఉన్నారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూదం, మట్కా, గుట్కా, నాటుసారా లేకుండా పూర్తిస్థాయిలో పోలీసులు నియంత్రించారు. కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తో పాటు మరో ఇద్దరు ఏసీపీలు పదిమంది సీఐలు, 25 మంది ఎస్సైలు, 350 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొని సేవలందించారు.

# యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా

## తిరుపతిలో అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోందని వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోందని సీఎం తెలిపారు. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో.. గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు.. వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా.. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరమన్న సీఎం.. తిరుపతిలో ఏర్పాటు చేసే ఏపీ-ఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా ఉండాలన్నారు. రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. తిరుపతిలోని ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీ ఫస్ట్ ఏర్పాటు కానుందన్న చంద్రబాబు.. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సూచించారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం

## మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాలి. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే.ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగింది. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారు" అని సీఎం అన్నారు.

# కోనసీమలో వైభవంగా ప్రభల ఉత్సవం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

# ఎన్నికలప్పుడే కాదు..

## ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తాం: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: ఎన్నికలప్పుడే కాదు, ప్రజలు ఎప్పుడు కష్టాల్లో ఉన్నప్పుడూ వస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పాలేరులో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తారని చెప్పారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, మద్దులపల్లి వద్ద కొత్త మార్కెట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సీపీఐ పార్టీ వందేళ్ల ఉత్సవాల్లో సీఎం పాల్గొంటారని వెల్లడించారు. ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశమవుతారని, ఈ సమావేశానికి కార్పొరేషన్ పరిధిలోని కార్యకర్తలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# ధరణి, భూ భారతి

## కుంభకోణంలో 15 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి

రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముంది" అని సీపీ తెలిపారు.

# హైదరాబాద్ మెట్రో రెండో దశ..


మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. "ఇప్పటికే మెట్రోను LT నుంచి స్వాధీనం చేసుకుని.. రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరు ప్రకటించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి మెట్రో రెండో దశ నిర్మాణం గురించి చర్చించాను. ముందుగా మెట్రో మొదటి దశను LT నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని ఖట్టర్ చెప్పారు. అందుకు సంబంధించిన ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి కావాలన్నారు. ఆ తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా ఖట్టర్ గుర్తు చేశారు" అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వంLT నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎంతో చర్చించి నిర్ణయించినట్లు కూడా ఖట్టర్ తెలిపారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరపున ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని.. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ప్రతిపాదించలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారుల పేర్లు పంపాలని కోరారు.

# గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అనిత,

మొదటి పేజీ తరువాయి



'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని పరిదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినందించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కనువిప్పు కళాబృందంలో కొమురవెల్లి ఎఎస్ఐ పి, సత్యనారాయణరెడ్డి**

మేకార్తి దినపత్రిక జనవరి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బీజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధి మల్లికార్జున స్వామి దేవస్థానం ముఖ ద్వారం దగ్గర కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొమురవెల్లి మండల ఎఎస్ఐ పి, సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు



ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు,రాజు, తిరుమల,సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,తండ బిక్షపతి,ఎల్ల సిద్దులు, తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలి

**- లక్ష్మీదేవి పల్లి గ్రామసర్పంచ్ రమేష్**

మేకార్తి దినపత్రిక జనవరి17 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో క్రీడా స్ఫూర్తితో జీవితంలో రాణించాలని లక్ష్మీదేపల్లి గ్రామ నూతన సర్పంచ్ రమేష్ అన్నారు శనివారం గ్రామంలో కీర్తిశేషులు పాతూరి రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని చెప్పారు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని చెప్పారు యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు వద్దు మైదానమే ముద్దు అని నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. యువకులు క్రీడల్లో రాణించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి గ్రామ ప్రతినిధులు వార్డు మెంబర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పంపిణీ

**- పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పంపిణీ భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్



మాట్లాడుతూ 625 కోట్లు ఖర్చు చేసి 2.0 ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలో 25 లక్షల మంది ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడానికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు శ్రీకారం చుట్టడంతోపాటు గతంలో 10.58 కోట్ల మంది అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేయడంతో పాటు వారికి 300 రూపాయలు సబ్సిడీని అందిస్తున్నటువంటి భారత ప్రధాని విశ్వ గురువు గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారికి గంభీరావుపేట మండల శాఖ పక్షాన మరియు ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఆడెపు రవీందర్ సర్పంచులు బండ సుకన్య దేవయ్య పొన్నాల మహేష్ ఉపసర్పంచ్ నవీన్ కుమార్ నాయకులు దేవేందర్ యాదవ్ దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పత్తి స్వామి రాజు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంత్ రాజు మహేష్ దుర్గేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు బాలయ్య రాజిరెడ్డి దేవరాజు రాకేష్ నారాయణ ఎల్లం రవీందర్ శ్రీనివాస్ చారి చంద్రం యాదవ్ రాజు రవీందర్ నాయక్ నవీన్ రాజు నాయకులు పాల్గొన్నారు

# కల్వకుంట లోపాలకవర్గం ఆధ్వర్యం లో గ్రామ సభ....

మేకర్తి దిన పత్రిక రిపోర్టర్ నిజంపేట .రాము జనవరి 17



మెదక్ జిల్లా నిజంపేట్ మండలం. కల్వకుంట గ్రామంలో ఉన్న డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్, సి సి రోడ్లు, అభివృద్ధి గురించి చర్చించారు. అందే కొండల్ రెడ్డి గారు మాట్లాడుతూ. ప్రతి సమస్యను, పరిష్కారిస్తాను. హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కవిత. వార్డు సభ్యులు, గ్రామ యువకులు.గ్రామ పంచయతీ సిబ్బంది పాల్గొన్నారు...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం .నార్లపూర్. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల.

మేకార్తి దినపత్రిక జనవరి 17 నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.

నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామం 20 సంవత్సరాల క్రితం నార్లాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు మరియు వారికి విద్యను బోధించిన ఆనాటి ప్రధానోపాధ్యాయులు నరోత్తమ రెడ్డి మరియు ఉపాధ్యాయులు శారద రవీందర్ వెంకట నరసింహారావు దేవేందర్ టి శ్రీనివాస్ అశ్వద్ధామ తిరుపతి వెంకట స్వామి ఎం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వారు మేం చదివు చెప్పిన విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా రాజకీయ రంగంలో ఇతర ప్రైవేటు రంగాలలో ఉద్యోగులు గా. వివిధ రంగాల్లో మంచి స్థాయిలో స్థిరపడ్డందుకు చాలా సంతోషంగా ఉన్నది అని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గురువులకు పిల్లలు ఇచ్చే దక్షిణా వారి జీవితంలో గొప్ప



స్థాయిలో స్థిర పడటం అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులైన నార్లపూర్ మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యుడు అయినా నీలం సంజీవులు మరియు వారి బాల్య మిత్రులు బాలరాజ్ నీలం వెంకటేష్ నవీన్ గౌడ్ స్వామి రంజిత్ గారి ఆధ్వర్యంలో వారి బాల్య మిత్రులు అందరితో కలిసి 20 సంవత్సరాల తీపి జ్ఞాపకాలని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈరోజు మళ్లీ మా జీవితకాలంలో మర్చిపోలేని రోజుగా ఉంటుందని విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు గుర్తు చేసుకున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి.

మేకార్తి దినపత్రిక జనవరి 17.నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.



నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన చిప్ప లక్ష్మి. అనారోగ్యంతో మరణించిన విషయాన్ని వారి కుటుంబ పరిస్థితిని స్థానిక గ్రామ నాయకులు ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గారు వెంటనే స్పందించి స్థానిక నాయకుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు కార్యక్రమంలో కుల పెద్దలు రాజేందర్, టైలర్ బాలయ్య, ప్రసాద్ లక్ష్మణ్ మరియు గ్రామ పెద్దలు అందె నర్సింహా రెడ్డి జీడీ మహేందర్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బి. సి కాలనీ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ .శ్రీ.బక్కి వెంకటయ్య

మేకార్తి దినపత్రిక జనవరి 17 అక్బర్ పెట్ భూంపల్లి మండలం రిపోర్టర్ బాస బాలకిషన్.

అక్బరు పేట-భూంపల్లిమండలం భూంపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా. భూంపల్లి గ్రామం లోని బి సి కాలనీ కాలనీ వాసులు రోడ్డు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఆ సమస్యను చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకురాగా చైర్మన్ వెంకటయ్య సర్పంచ్ రంగయ్య గారి జన్నారెడ్డి సమస్య పరిష్కారం కొరకు ఈరోజు సిసి రోడ్డు పనులను.కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం కాలిని వాసులు మాట్లాడుతూ కాలిని లో డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని చైర్మన్ వెంకటయ్య కు దృష్టి కి తీసుకురాగా అనంతరం.యస్. సి యస్ టి చైర్మన్ వెంకటయ్య . మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులందరూ చైర్మన్ వెంకటయ్య , అలాగే సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ జన్నారెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, వార్డు సభ్యులు ప్రవీణ్,కొండలు.అక్బర్పేట సర్పంచ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల



నవ్య నరేష్, బి సి కాలనీ.వసూలు.స్వామి గౌడ్ రమేష్ నవాజ్ రాములు దివాకర్ .లింగం గౌడ్ సాయి.సంతోష్.యాదగిరి.నందు.

# మాఘ అమావాస్య జాతరకు ముస్తాబైన మల్లారెడ్డిపేట అంజన్న.

మే కార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో మాఘ అమావాస్య జాతరకు సిద్ధమైంది అద్దంలా మెరిసే బండలు చుట్టుగుట్టలు పచ్చని పొలాలు జల పాతాల మధ్య కొలువుదీరిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం చరిత్రాత్మక ప్రాధాన్యత ను సంతరించుకుంది. ఇక్కడ రాముడు ఆంజనేయుడి గుడులు అభిముఖంగా ఉండడం విశేషం హనుమంతుడి కంటి క్రాంతి కిరణాలు ఎల్లప్పుడూ రాముడి ప్రాదాలను స్పృశించే ల మలిచిన కాకతీయుల అపురూప రాతి కట్టడం భక్తులను మంత్రముగ్ధులను చేస్తుంది ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున ఇక్కడ పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారు ఈ ఏడాది జనవరి 18 ఆదివారం రోజున జాతర జరగనున్నది ఈ వేడుకలకు కామారెడ్డి సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తారు అదేవిధంగా శ్రీరామ నవమి హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఘనంగా నిర్వహిస్తారు, హైదరాబాద్ నుంచి వచ్చేవారు కామారెడ్డి మీదుగా 160 కిలోమీటర్లు ప్రయాణించి భీముని మల్లారెడ్డిపేట చేరుకోవచ్చు రాజన్న సిరిసిల్ల నుంచి వచ్చేవారు కామారెడ్డి సిరిసిల్ల మార్గంలో 32 కిలోమీటర్ల ప్రయాణిస్తే గొల్లపల్లి స్టేజి నుంచి భీముని మల్లారెడ్డిపేటకు చేరుకోవచ్చు

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

మేకార్తి దినపత్రిక జనవరి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తన పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన విద్యార్థిని పొన్నం రుచిత.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ తన పుట్టినరోజు పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మున్నూరుకపు అధ్యక్షులు బుర్ర రాజు మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన పొన్నం విద్యార్థిని రుచిత. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పర్యావరణ పరిరక్షణలో ప్రతి మొక్కలు నాటాలని భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలని అందులో భాగంగా మొక్క నాటడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పొన్నం తిరుపతి కట్ట నర్సింగం పిట్టల మల్లేశం పొన్నం శేఖర్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ముస్తఫానగర్ గ్రామంలో క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్

**సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ బండ సుకన్య దేవయ్య మరియు ఉప సర్పంచ్ శివంది దేవేందర్ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుకన్య మాట్లాడుతూమానసిక ఉల్లాసం కొరకు ఆటలుచాలా ముఖ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ చెరుపల్లి సరస్వతి రాజేందర్ దోమకొండ దివ్య శేఖర్ అనంత భారతి నర్సింలు మారబోయిన లావణ్య కృష్ణమూర్తి మరియు మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నరసయ్య చెరుపల్లి సాగర్ నర్సింలు కొక్కు దేవేందర్ యాదవ్ ప్రసాద్ రావు బండ రమేష్ అనంత రాజయ్య మల్యాల సురేందర్ సుద్దాల సత్తయ్య చిలుక నందం చెరుపెల్లి సతీష్ పాల్గొన్నారు

# దుబ్బాక కెనరా బ్యాంక్ మేనేజర్ గారికి మేకార్తి దినపత్రిక క్యాలెండర్. ఇవ్వడం జరిగింది.

మేకార్తి దినపత్రిక జనవరి 16 సిద్దిపేట జిల్లా అక్బర్ పెట్ భూంపల్లి మండలం బాస బాలకిషన్.రిపోర్టర్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం. కెనరా బ్యాంక్ మేనేజర్ గారికి మేకార్తి దినపత్రిక జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి. మరియు . అక్బర్ పేట భూంపల్లి మండల రిపోర్టర్ బాస బాలకిషన్ కలిసి. మేకార్తి దినపత్రిక క్యాలెండర్. అందించడం జరిగింది..



దుల్మిట్ట మండలం, హనుమతండా గ్రామంలో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

# కూడవెల్లి జాతరకు సర్వం సిద్ధం.

- రేపటినుండి ఉత్సవాలు ప్రారంభం
- రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు.





మెజార్టీ దినపత్రిక జనవరి 17 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

దుబ్బాక. అక్బర్ పెట్ భూంపల్లి మండలం . రామేశ్వరం పల్లీ. రామలింగేశ్వరాలయం లో ప్రతియేటా పుష్య అమావాస్య రోజున . ఉదయం. 4.0 గంటల నుండి భక్తులందరూ. వాగులో స్నానములు ఆచరించి కూడవెల్లి రామలింగేశ్వర ఆలయం లో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి.వెంకటేశ్వర స్వామి వేణుగోపాల స్వామి రాధరుక్మిని . మహాగణపతి సుబ్రమణ్య స్వామి ఆంజనేయస్వామి బొబ్బిలి వీరన్న వీరభద్ర స్వామి వారికి అధికసంఖ్యలో వచ్చి దర్శించుకుంటారు. పుష్య అమావాస్య రోజున అంగరంగ వైభోగంగా జాతర జరుగును. కావున ఆదివారం ఉదయం నుండి ప్రారంభం కానున్నాయి. భక్తులు . మూడు జిల్లాలు కలిసి ఉండడం వలన . మెదక్. నిజామాబాద్. కామారెడ్డి . రాజన్న సిరిసిల్ల. సిద్దిపేట సంగారెడ్డి హైదరాబాద్.ఇతర రాష్ట్ర ల నుండి చుట్టుపక్కన మండలల నుంచి గ్రామాల నుంచి భక్తులు వస్తారు .శ్రీరామచంద్రుల వారు పుష్య అమావాస్య రోజున స్నానం ఆచరించాడు కనుకం అదేరోజు భక్తులు స్నానం చేసి దైవ దర్శించుకుంటే సకలపాపలు పోతాయని నమ్మకం.

భక్తులకు ఇబ్బందులు లేకుండా.అన్ని సదుపాయాలు .చేశారు పోలీస్ సిబ్బంది. బైక్ పార్కింగ్ కరుపర్కింగ్ మరియు వైద్యసిబ్బంది అంబులెన్స్. డ్రింకింగ్ వాటర్.సహాయక సిబ్బంది బారికేడ్లను ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ .ఏర్పాటు చేశారు .దుబ్బాక. సిద్దిపేట కామారెడ్డి మెదక్ బస్. డిపోల నుండి బస్సులు సిద్ధంగా ఉండును. ఆదివారం స్వామివారికి రుద్రాభిషేకం సర్వదర్శనం సాయంత్రం పల్లకి సేవ ఉంటుంది అదేవిధంగా సోమవారం ఉదయం రుద్రాభిషేకం బిల్వర్చనం పల్లకి సేవ ఉంటుంది. భక్తులందరూ వచ్చి దర్శించు కోగలరు ఇట్లు ఆశన్న గారి రాజిరెడ్డి ఆలయ చైర్మన్ మరియుఆలయ ఏవో శ్రీధర్ రెడ్డి. ఆదివారం స్వామివారికి రుద్రాభిషేకం సర్వదర్శనం సాయంత్రం పల్లకి సేవ ఉంటుంది అదేవిధంగా సోమవారం ఉదయం రుద్రాభిషేకం బిల్వర్చనం పల్లకి సేవ ఉంటుంది. భక్తులందరూ వచ్చి దర్శించు కోగలరు ఇట్లు ఆశన్న గారి రాజిరెడ్డి ఆలయ చైర్మన్ మరియుఆలయ ఏవో శ్రీధర్ రెడ్డి.

## ఎస్ టి యు క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ.



మేకార్తి దినపత్రిక జనవరి 17
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఎస్టీయు క్యాలెండర్ డైరీ 2026 ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం చేర్యాల లో ఎంఈఓ బి..నరేందర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కర్రోల్ల స్వర్ణకుమార్ ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీనివాసు సీనియర్ నాయకులు బసవరాజు కనకయ్య రేకులపల్లి లింగారెడ్డి వి . ప్రభాకర్ సాజిద్ పాషా కంకటి శ్రీనివాస్ మద్దూరు మండల బాధ్యులు రచ్చ కనకయ్య ఎస్. యాదగిరి పాల్గొన్నారు.

## బి. సి కాలనీ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ .శ్రీ.బక్కి వెంకటయ్య.



మేకార్తి దినపత్రిక జనవరి 17 అక్బర్ పెట్ భూంపల్లి మండలం రిపోర్టర్ బాస బాలకిషన్.

అక్బరు పేట-భూంపల్లిమండలం భూంపల్లి గ్రామంలో

సిద్దిపేట జిల్లా. భూంపల్లి గ్రామం లోని బి సి కాలనీ కాలనీ వాసులు రోడ్డు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఆ సమస్యను చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకురాగా చైర్మన్ వెంకటయ్య సర్పంచ్ రంగయ్య గారి జన్నారెడ్డి సమస్య పరిష్కారం కొరకు ఈరోజు సిసి రోడ్డు పనులను.కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం కాలిని వాసులు మాట్లాడుతూ కాలిని లో డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని చైర్మన్ వెంకటయ్య కు దృష్టి కి తీసుకురాగా అనంతరం.యస్. సి యస్ టి చైర్మన్ వెంకటయ్య . మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం కాలనీ వాసులందరూ చైర్మన్ వెంకటయ్య , అలాగే సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ జన్నారెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, వార్డు సభ్యులు ప్రవీణ్,కొండలు.అక్బర్పేట సర్పంచ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల నవ్య నరేష్, బి సి కాలనీ.వసూలు.స్వామి గౌడ్ రమేష్ నవాజ్ రాములు దివాకర్ .లింగం గౌడ్ సాయి.సంతోష్.యాదగిరి.నందు. ,గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

## సాయి చరణ్ ను సన్మానించిన ఆక్స్ఫర్డ్ పాఠశాల యజమాన్యం

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల లో చదివిన చొక్కాయ గారి సాయి చరణ్ ఇస్రో కు ఎంపిక కావటం పట్ల ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ మా పాఠశాలలో చదివిన విద్యార్థి కృషి, పట్టుదలతో ఇస్రోలో శాస్త్రవేత్తగా ఎంపికై గ్రామం లోని విద్యార్థులు కూడా దేనికి తీసిపోరు అని రాబోవు తరాల విద్యార్థులకు మార్గ నిర్దేశకుడు అయ్యాడని భవిష్యత్తులో ఇంకా గొప్ప స్థానాలు అలంకరించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిజేస్తూ చిరు సత్కారని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుపుల శ్రీనివాస్ గౌడ్ స్మారకార్థం కుమారుడు మెరుపుల సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు .

మేకార్తి దినపత్రిక జనవరి 17 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.





దుబ్బాక మున్సిపల్ పరిధి ధర్మాజీపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెరుపుల శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం కుమారుడు మెరుపుల సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ స్థాయి మరియు ఆహ్వాన వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందొఇందులో భాగంగా మొదటి బహుమతి 10000 రూ.తుజల్ పూర్ మరియు రెండవ బహుమతి 5000 రూ. మిరుదొడ్డి క్రీడాకారులు కైవసం చేసుకోవడం జరిగిందొఈ రెండు రోజులు జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ కి నియోజకవర్గం మరియు ఇతర ఆహ్వాన క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన ప్రతి క్రీడాకారునికి క్రీడాభివందనం తెలియజేస్తున్న.ఈ కార్యక్రమానికి సహకరించినప్రాణ దేవరాజ్బూజు మహేష్,పొసరిగల్ల రాజు(సీనియర్ క్రీడాకారుడు) మరియు పర్యవేక్షకులు దివిటి నవీన్,దుబ్బాక మహేష్,లోకని వంశీ,దుద్దెడ ప్రశాంత్,గ్రామ పెద్దలు,యువకులకు ప్రత్యేక ధన్యవాదములొ

## ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపిక

- 25న వరంగల్ లో ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకోనున్న బొంగు మల్లేశం యాదవ్

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువరైతు మహానంది అవార్డు గ్రహీత, బొంగు మల్లేశం యాదవ్ ఎంపికయ్యారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ లో ఈ నెల 25న ఇండియన్ ఐకాన్ పురస్కారం తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు ప్రధానం చేయనున్నారు. గత కొంతకాలంగా సేంద్రియ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో దాదాపు 20 రకాల కూరగాయల సాగు చేస్తూ రాణిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశామని సంస్థ నిర్వాహకులు తెలిపారు.ఈ అవార్డు కు ఎంపిక కావడం పై మిత్రులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కార్పొరేషన్ ఎలక్షన్ లో బిజెపి హవా

మేకార్తి దినపత్రిక జనవరి17 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



నిన్న మహారాష్ట్ర లొ కార్పొరేషన్ ఎలక్షన్ లొ జరిగిన బీజేపీ కూటమి అత్యధికంగా మెజారిటీ గెలపొందిన సందర్భంగా సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కసనగొట్టు సంతోష్ మాట్లాడుతూ రాబోయే రోజులో సిద్దిపేట మున్సిపాలిటీ కూడా గెలుచుకుంటున్నాము ఈ కార్యక్రమం లొ బీజేపీ నాయకులు గుండ్ల జనర్ధన్, ఉమాపతి, తోడుపునూరి వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు బొడ్డు సునీల్, సంతోష్, గందే సంతోష్, దేవేందర్, ఎర్వ గణేష్, బోగి శ్రీనివాస్, బందరం కనకరాజు, సత్తన్న చెంది, టీ శ్రీనివాస్,యాదగిరి, వీరారెడ్డి, కార్తీక్, వేంకట్రావు, ప్రశాంత్, భాను, ప్రణయ్, సాగర్, ప్రసాద్, ఎల్లం, చెప్పయాలా రాజు, మనోహర్

## రహదారి భద్రత సాధ్యం

- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్ఐ సౌజన్య



మేకార్తి దినపత్రిక జనవరి 17
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి బెజ్జంకి పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బెజ్జంకి ఎస్ఐ సౌజన్య పాఠశాల విద్యార్థులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారిపై వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలరని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు రహదారి నిబంధనలపై అవగాహన ఉంటే, వారు తమ తల్లిదండ్రులను మరియు ఇతరులను హెచ్చరించగలరని, తద్వారా సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంతో ప్రయాణించవద్దని, మైనర్స్ వాహనం నడపవద్దని , సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు పిల్లల ద్వారా వివరించారు.చిన్నారులు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన యాదవ సర్పంచ్ వార్డ్ సభ్యులకు సన్మానం

అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లు పల్లె గ్రామ సర్పంచ్ సత్తయ్య యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపెట్ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఘనంగా శనివారం సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ కొక్కు వెంకట యాదవ్ ఎక్కలదేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లుపల్లి అధ్యక్షులు ఊరడి రాజయ్య యాదవ్ వార్డు సభ్యులు బురవేణి రేవతి పరశురాములు యాదవ్ బురవేణి మహేష్ యాదవ్ మారవెని సత్తయ్య యాదవ్ కొమురయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను ఖండిస్తూ ధర్నా

- టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు
- కామారెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 17



ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్‌టీవీ విలేకరులు నిర్వహించిన నిరసన ధర్నాకు టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది. ఎన్‌టీవీ విలేకరులు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, సభ్యులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్‌టీవీ విలేకరులకు మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల అరెస్టులను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట జర భద్రం ప్రజల ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా...

మేకార్తి దినపత్రిక జనవరి 17





కామారెడ్డి పట్టణంలో విద్యానగర్ ప్రాంతంలో 80 ఫీట్ల రోడ్డు ప్రధాన రహదారికి రెండు రోడ్లకు అనుకున్నటువంటి లింకు రోడ్డు చాలా వాహనాలు వస్తూ. పోతూ. ఉంటాయి పండగపూట హాలిడేస్ కావడంతో పిల్లలు చైనా మాంజను కొనుగోలు చేసి గాలిపటాలతోని ఆడుకోవడంలో అక్కడక్కడ చైనా మాంజా వుందో తెలియని పరిస్థితిలో వాహనదారులకు మెడకు చెవుకు చేతులకు శరీరంలో ఎక్కడ తాగి కోస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నది.. ఇది ఇలా ఉంటే పోలీసులు ఎంతో అవేర్నెస్ కల్పించి వారికి అవగాహనతో చాలా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినా గాని వినకుండా కొందరు వ్యాపారస్తులు చైనా మాంజా తో వ్యాపారం చేసి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులు పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి ఆర్టీసీ డిపోలోని మెకానికల్ గ్యారేజ్‌లో టెక్నికల్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన సదస్సు



మేకార్తి దినపత్రిక జనవరి 17

ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ కె. మధుకర్ మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులకు నిర్దేశిత కాల వ్యవధిలో సకాలంలో సర్వీసులు చేయాలని సూచించారు. బస్సుల సాంకేతిక పరిస్థితిపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది శ్రవణ్, కృష్ణ తేజతో పాటు ఆర్టీసీ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'గట్-మైక్రోబయమ్' చికిత్సల్లో ముందడుగు!

మేకార్తి దినపత్రిక జనవరి 17

పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా (గట్-మైక్రోబయమ్) చికిత్సలో ముందడుగు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఏఐజీ)లో ఆసియాలోనే ఆధునిక సెంటర్ ఫర్ మైక్రోబయమ్ రీసెర్చ్ ఇండియా అందుబాటులోకి వచ్చింది. ప్రఖ్యాత గట్ జర్నల్ ఎడిటర్, గట్ వ్యాధుల నిపుణులు ఎమాద్ ఎల్-ఒమర్, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి కలిసి తాజాగా దీనిని ప్రారంభించారు. "దీర్ఘకాలిక జీర్ణకోశ వ్యాధులతోపాటు గట్ మైక్రోబయమ్ ఆధారిత పరిశోధనలు, ఆధునిక చికిత్సలు అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్(ఐబీడీ), ఫ్యాటీ లివర్, ఊబకాయం, మెటబాలిక్ వ్యాధులు, పాంక్రియాటైటిస్, పెరుగుతున్న ఇతర జీర్ణకోశ వ్యాధులపై ఈ కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తుంది.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధి

- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పర్యవేక్షణతో నిధులు
- వేములవాడ లో రాజన్న ఆలయ విస్తరణ, మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం
- మంత్రి సీతక్క
- భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కు చెల్లింపు

మేకార్తి దినపత్రిక జనవరి 17

భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేయిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అత్యంత భక్తుల రద్దీ ఉండే ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల విషయమై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సీఎం, మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం త్వరలోనే అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అలాగే మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఆదివాసి పూజారులు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా గద్దెల పునర్నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు వందల ఏండ్ల పాటు నిలిచిపోయేలా.. రెండు వందల కోట్ల రూపాయలకు పైగా మంజూరు చేసి.. రానున్న తరాలకు చరిత్ర తెలిసేలా పనులు సీఎం రేవంత్ రెడ్డి చేయించారని వివరించారు. ఈ నెల 18వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మేడారం రానున్నారని, అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 19వ తేదీన మేడారం జాతర పనులను సీఎం, మంత్రులు ప్రారంభిస్తారని వెల్లడించారు. మేడారం జాతరకు ముందు రాజన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగానే తాను ఇక్కడికి వచ్చానని వివరించారు. మేడారం జాతరకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు స్వాగతం పలికామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తల్లులను దర్శించుకోవాలని కోరారు.

రూ.150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ..

రూ. 150 కోట్ల నిధులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలోని సీఎం



రేవంత్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న భక్తులకు వేగంగా స్వామి వారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా పనులు సాగుతున్నాయని వివరించారు. ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి, చొరవతోనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. మేడారంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. మేడారంలో మొక్కలు చెల్లించుకునే ముందు వేములవాడ కు రావడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణం, విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏ ఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

- ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

మేకార్తి దినపత్రిక జనవరి 17



సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్‌లో సిద్ధిపేట మూడవ ఠాణా లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. పాపయ్య (2164) విధి నిర్వహణలో గుండెపోటు రాగా , చికిత్స పొందుతూ హాస్పిటల్లో కన్నుమూశారు. కరీంనగర్‌లో ఆయన భౌతికకాయానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ విషాద సమయంలో పోలీస్ యంత్రాంగం పాపయ్య కుటుంబానికి అండగా నిలిచింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో పోలీస్ అధికారులు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, ఆర్ఎస్ఐ నిరంజన్, ఎస్ఐ మల్లేశం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్ ఆదేశాల మేరకు, మృతుని కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. 30,000 నగదును అధికారుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు పాపయ్యకు భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు శ్రావణి, శివాని మరియు కుమారుడు సాయి ప్రణీత్ ఉన్నారు. ఒక నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం పోలీస్ శాఖకు తీరని లోటని అధికారులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇలా తయారయ్యారేంటి

మేకార్తి దినపత్రిక జనవరి 17



బెంగళూరులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న 31ఏళ్ల యువతి కె.ఆర్ పురం రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై నడుస్తూ వెళ్తుంటే ఆమె డ్రెస్సింగ్ చూసి.. కొంతమంది కామెంట్ చేశారు అక్కడే డ్యూటీలో ఉన్న మహిళా హోంగార్డ్ లక్ష్మీనరసమ్మ ఆ అబ్బాయిలను బెదిరించి పంపించేసింది తర్వాత.. "రోడ్డుపైకి వచ్చినప్పుడు నిండుగా బట్టలేసుకుంటే ఈ పరిస్థితి రాదు కదమ్మా" అని యువతికి సలహా ఇచ్చింది అంతే.. ఆ యువతికి కోపం తన్నుకొచ్చి హోంగార్డును రోడ్డుపైనే జుట్టుపట్టుకొని రక్తమొచ్చేలా కొట్టింది స్థానికులు వచ్చి ఆపారు హోంగార్డు ఫిర్యాదుతో యువతిని పోలీసులు అరెస్టు చేయగా.. కోర్టు ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపింది అమ్మ బట్టలు సరిగా వేసుకోమని చెప్పడం కూడా చాలా పెద్ద నేరం అయ్యింది ఇప్పుడు పోయేకాలం దాపురించి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి బ్రహ్మం గారు చెప్పిన నట్లుగానే జరుగుతుంది..

# ఈడీ జం మమతా బెనర్జీ.. సుప్రీంకోర్టులో వాదోపవాదాలు

మేకార్తి దినపత్రిక జనవరి 17



ఈడీ తరపున సొలిసిటర్ తుషార్ మెహతా.. మమతా బెనర్జీ తరఫున అభిషేక్ సింఘ్వీ, కపిల్ సిబాల్ వాదనలు తమ అధికారుల ఫోన్లు, కీలక డాక్యుమెంట్స్‌ని మమతా బెనర్జీ సహా పోలీసులు లాక్కున్నారన్న తుషార్ మెహతా అసలు ఐ-ప్యాక్ ఆఫీస్‌కి వెళ్లాల్సిన అవసరం ఏంటని.. సీసీటీవీ ఫుటేజ్‌ని పోలీసులు ధ్వంసం చేశారని వాదనలు మరోవైపు.. సోదాలు చేసేందుకు రెండేళ్ల ఎందుకు ఎదురుచూశారని ప్రశ్నించిన మమతా తరపు న్యాయవాదులు ఎన్నికల ముందే తనిఖీలు చేయాల్సిన అవసరం ఏంటి? ఇంత హడావుడి ఎందుకు అంటూ నిలదీసిన లాయర్లు ఇరు వర్గాల వారి వాదనలు విన్న తర్వాత.. ఈ కేసుని పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్న సుప్రీంకోర్టు

# ఇస్రో శాస్త్రవేత్త ను సన్మానించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్

మేకార్తి దినపత్రిక జనవరి 17



గంభరావుపేట మండల కేంద్రానికి చెందిన చొక్కయ్య గారి శ్రీనివాస్- శివరంజని గార్ల కుమారుడు చొక్కయ్య గారి సాయిచరణచారి ని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి మల్లుగారి పద్మ నర్సాగౌడ్ గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సాయి చరణ్ ను అభినందించారు.. సాయి చరణ్ తండ్రి శ్రీనివాస్ ఆర్టీసీలో సామాన్య ఉద్యోగి.. వారి తల్లి శివరంజని గృహిణిగా ఉన్నారు.. స్వయంకృషితో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్న అతనిని అందరూ అభినందించారు.

# గజసింగవరం సర్పంచ్ కు సన్మానం

మేకార్తి దినపత్రిక జనవరి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సేవా సంక్షేమ సంగం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం లో భాగంగా గజసింగవరం సర్పంచి ఉమ్మారెడ్డి విమలను జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కలసి సన్మానించారు.

# బూత్ నిర్మాణ అభియాన్ మండల కార్యాశాల

మేకార్తి దినపత్రిక జనవరి 17 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఆడెపు రవీందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మండలంలో గల బూత్ అధ్యక్షులు ఇన్ ఆక్టివ్ గా ఉన్న దగ్గర కొత్త అధ్యక్షుడునీ ఎన్నుకోవడం అధ్యక్షులు లేని దగ్గర బూత్ కమిటీలు వేయడం తప్పనిసరి అని మేరా బూత్ - సబ్సే మజ్బూత్ ఉన్నప్పుడే ఎన్నికలు ఏవైనా భారతీయ జనతా పార్టీ గెలుపే సాధ్యం అవుతుందని పార్టీని మరింత పటిష్టం చేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొంటూ పార్టీ నాయకులంతా కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు బండ సుకన్య దేవయ్య పొన్నాల మహేష్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పత్తి స్వామి నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంత్ రాజు మహేష్ దుర్గేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు బాలయ్య రాజిరెడ్డి దేవరాజు రాకేష్ నారాయణ ఎల్లం రవీందర్ శ్రీనివాస్ చారి చంద్రం యాదవ్ రాజు రవీందర్ నాయక్ సాయిలు నవీన్ రాజు స్వామి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ 2026" పేరిట ప్రత్యేక కార్యక్రమం.

- 10 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు..
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయండి..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



మేకార్తి దినపత్రిక జనవరి 17

సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణరక్షణే లక్ష్యంగా పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ - 2026" అని, జిల్లా వ్యాప్తంగా 10 రోజుల పాటు రోడ్డు భద్రత పై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణరక్షణకు సహకరించి, క్షేమంగా వాహనాలు నడపుతూ సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించవలసింది ప్రతిజ్ఞ చేయించారు సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఆరైవ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి, కార్యాలయ సిబ్బందితో ట్రాఫిక్ నిబంధనలు పాటించవలసిందిగా ప్రతిజ్ఞ చేయించారు

# ఆందోల్- జోగిపేట మున్సిపల్ రిజర్వేషన్లలో ఎన్నో ఆశలు.. కానీ.. అంతా తలకిందులే.!

మేకార్తి దినపత్రిక జనవరి 17




ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్ల వివరాలు విడుదల చేశారు. మొత్తం 20 వార్డులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇది..

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ల జాబితా

వార్డు 1: ఎస్సీ -- జనరల్ వార్డు 2: అన్ రిజర్వుడ్ - జనరల్ వార్డు 3: ఎస్.సి - జనరల్ వార్డు 4: అన్ రిజర్వుడ్-- మహిళ వార్డు 5: జనరల్ - మహిళ వార్డు 6: అన్ రిజర్వుడ్ --మహిళ వార్డు 7: అన్ రిజర్వుడు - జనరల్ వారు 8: ఆన్ రిజర్వుడు - జనరల్ వార్డు 9: అన్ రిజర్వుడు (బిసి) - మహిళ వార్డు 10: మహిళ (బిసి) వార్డు 11: మహిళ (బిసి) వార్డు 12: అన్ రిజర్వుడు (మహిళ) వార్డు 13: బిసి (జనరల్) వార్డు 14: జనరల్ (మహిళ) వార్డు 15: బిసి జనరల్ (మహిళ) వార్డు 16: బిసి జనరల్ వార్డు 17: ఎస్టీ (జనరల్) వార్డు 18: ఎస్సీ - (మహిళ) వార్డు 19: జనరల్ (మహిళ) వార్డు 20: అన్ రిజర్వుడ్ (జనరల్)ఈ స్థానిక వార్డు అభ్యర్థుల రిజర్వేషన్ల ప్రక్రియలో ఎన్నో ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు నిరాశకు గురయ్యారని చెప్పుకోవచ్చు

# తెలుగుదనం ఉట్టిపడే సంక్రాంతి ముగ్గు

- మహిళా కానిస్టేబుల్ ప్రతిభ
- సంప్రదాయం -- సామాజిక బాధ్యతల సమన్వయం

మేకార్తి దినపత్రిక జనవరి 17

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంక్రాంతి ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు.అవగాహనతో కూడిన ముగ్గులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం, చైనా మాంజా ప్రాణాలకు ముప్పుగా మారుతున్న తీరు, మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశాలను ప్రతిబింబించే చిత్రాలతో ముగ్గులు రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పించారు.మహిళా కానిస్టేబుల్ ప్రతిభ తెలుగుదనం ఉట్టిపడేలా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వనజ ఈ ముగ్గును



అందంగా అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయం -- సామాజిక బాధ్యతను మేళవించిన విధంగా ముగ్గు రూపొందించారు.సాంస్కృతిక విలువల ప్రోత్సాహం సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, సమాజంలో సాంస్కృతిక విలువలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# మేడారంలో మంత్రివర్గ సమావేశ నిర్వహణపై హర్షం

- కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

మేకార్తి దినపత్రిక జనవరి 17



ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ మేడారం మహా జాతర సందర్భంగా మొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉందని ఆదివాసీల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా సమ్మక్క సారలమ్మల తల్లుల ప్రాంగణంలో ఈ సమావేశం జరుగనుండడం ఆదివాసీల రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడమేనని ఆదివాసీలు ఎందులో తీసిపోరని మరీ ముఖ్యంగా ఆదివాసి ముద్దుబిడ్డ ధనసరి సీతక్క మంత్రివర్గంలో ఉంటూ ఈ గడ్డపై మంత్రి హోదాలో మంత్రివర్గ సమావేశంలో పాల్గొనడం ఇక్కడి ప్రజలకు చాలా గర్వకారణమని ఆదివాసీలు ఈ విషయం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇంతటి చారిత్రక నిర్ణయం పట్ల తామంతా గర్వపడుతున్నట్లుగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ తెలియజేశారు సమ్మక్క సారలమ్మ ఘన కీర్తిని భావితరాలకు ఆదర్శవంతంగా తీసుకెళ్లడంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంటుందని వారి పోరాటపటిమను ప్రస్ఫుటించుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు.

# వరంగల్ బస్టాండ్ పనులను పరిశీలించిన ఇనగాల



మేకార్తి దినపత్రిక జనవరి 17

శనివారం వరంగల్ కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పర్యటించిన వివరాలు వరంగల్ కూడా కు సంబంధించిన భూమిని మరియు డెవలప్మెంట్ పనులను మున్సిపల్ కమిషనర్ కూడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పై తో కలిసి సందర్శించడం జరిగింది.పైడిపల్లి గ్రామంలో ఉన్న కూడాకు సంబంధించిన భూమిని అభివృద్ధి చేసేందుకు భూమిని పరిశీలించి ఈ భూమి అభివృద్ధి అయితే చుట్టుపక్కల ఉన్న రైతుల భూములకు గ్రామ ప్రజలకు ప్రాముఖ్యత పెరుగుతుంది అని పేర్కొన్నారు. తధానంతరం కొత్తపేట గ్రామ దారి నుండి పోతున్న ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ పాయింట్ ను పరిశీలించడం జరిగింది. వరంగల్ బస్టాండ్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి,ఈ ఈ భీమ్రావు, ఏపీవో శంకర్ పాల్గొనడం జరిగింది.

# 19వ తేదీన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి చర్చా వేదిక జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ మాదిగ

మేకార్తి దినపత్రిక జనవరి 17



ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని అఖిలభారత మాలి సంక్షేమ సంఘం భవనములో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశము నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ మాట్లాడుతూ ఆసిఫాబాద్ పట్టణంలోని దళిత నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహ ఆవిష్కరణ తేదీని నిర్ణయించడం కొరకు ఈనెల 19వ తేదీ సోమవారం రోజున మధ్యాహ్నాము 12 గంటలకు జిల్లాలోని 15 మండలాల్లో గల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల వివిధ గ్రామాలకుల పెద్దల సమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున తప్పకుండా సకాలంలో హాజరహై ఈనెల 19వ తేదీన జరుగు చర్చావేదిక సమావేశాన్ని జయప్రదం చేయగలరని విజ్ఞప్తినేటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చంద్రగిరి సుదర్శన్ మాదిగ బంజారా బేరి జిల్లా నాయకులు భానోత్ గోపాల్ నాయక్ మండల నాయకులు దూడల అశోక్ మాదిగ జిల్లా నాయకులు చంద్రగిరి రవీందర్ మాదిగ మండల నాయకులు పోల్కార్ రామచందర్ మాదిగ కామ్ పెల్లి రాజలింగం మాదిగ తదితరులు పాల్గొన్నారు

# గంగాదేవిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక జనవరి 17



గీసుగొండ మండలం గంగాదేవిపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కూసం స్వరూప ప్రారంభించారు. జిల్లా పశు వైద్యాధికారి డా. మజ్జి బాలకృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సెక్స్ సార్టెడ్ సెమెన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పచ్చగడ్డి సాగు, ద్వారా పశువుల పాకల నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 75 పశువులకు వైద్య సేవలు అందించగా, దూడలకు నట్టల నివారణ మందులు, గర్భకోష వ్యాధుల చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, సాధారణ చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గోపాలమిత్రులు, రైతులు పాల్గొన్నారు.

# పెబ్బేరు లో యువిన్ పైన శిక్షణ కార్యక్రమం



మేకార్తి దినపత్రిక జనవరి 17

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లకు యూవిన్ యాప్ పైన శిక్షణ ఇస్తున్న యూవిన్ రీజినల్ కోఆర్డినేటర్ బాలకృష్ణ మాట్లాడుతూ యూవిన్ యాప్ లో గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలు కు ఇచ్చే వ్యాధి నిరోధకాల టీకాలు నమోదు చేసే విధానము గురించి ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.వ్యాక్సిన్ క్యారియర్ లో ఐస్ పాక్స్ కోల్డ్ చైన్ మైంటైన్ చేయాలని చెప్పినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరియు ఉష్ణోగ్రతలు ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అక్కడ ఉన్న సిబ్బందికి తెలియ జేసరు.కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి,జిల్లా వ్యాక్సిన్ కోల్డ్ చైన్ అధికారి పరశురామ్,హెల్త్ సూపర్వైజర్ పార్వతి,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,ఫార్మాసి ఆఫీసర్ కుమారి ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# ఇనగాల వెంకట్రాంరెడ్డిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక జనవరి 17



ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం లోని ల్యాదెళ్ల, పులిగిల్ల, సంగెం, గూడెపడ్,గవిచర్ల, గంగాదేవిపల్లి గ్రామాల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తదనంతరం ప్రత్యక్ష సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో ఈనెల 20వ తారీఖున జరిగే 21వ మందిర ప్రతిష్టత వేడుకకు తెలుగు బాప్టిస్టు సంఘం వారు ఆహ్వానించడం జరిగింది.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం

- ఆర్మూర్లో బిజెపి జెండా ఎగరవేస్తాం కలిగోట గంగాధర్

మేకార్తి దినపత్రిక జనవరి 17



అర్మూర్ పట్టణంలో ఈరోజు అంబేద్కర్ చౌరస్తా లో కలిగొట గంగాధర్ ఆధ్వర్యం లో మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్ కు, నాయకులకు మిఠాయిలు తినిపించి సంబురాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ: మోడీ నాయకత్వం లో మహారాష్ట్ర ప్రజలు మళ్ళీ ఒకసారి బీజేపీకి పట్టం కట్టరాని, అదే స్ఫూర్తి తో అర్మూర్ పట్టణం లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జండా ఎగురావేసి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, కలిగొట గంగాధర్, కందేశ్ ప్రశాంత్, సాయి, రంగన్న, రాజేశ్వర్, ప్రశాంత్, ఉదయ్ గౌడ్, యుగేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారంలో మంత్రివర్గ సమావేశం ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ హర్షం**



మేకార్తి దినపత్రిక జనవరి 17
మేడారం మహా జాతర సందర్భంగా తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడం చారిత్రక నిర్ణయమని ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ అన్నారు. సమ్మక్క--సారలమ్మల పవిత్ర ప్రాంగణంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించడం ఆదివాసీల ఆత్మగౌరవాన్ని, రాజకీయ చైతన్యాన్ని మరింత పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ గడ్డపై ఆదివాసి ముద్దుబిడ్డ ధనసరి సీతక్క మంత్రి హోదాలో మంత్రివర్గ సమావేశంలో పాల్గొనడం స్థానిక ప్రజలకు అపూర్వ గర్వకారణమని తెలిపారు. ఆదివాసీలను ఎక్కడా తక్కువగా చూడలేమని, వారి పోరాట చరిత్రకు ఇది సముచిత గౌరవమని అన్నారు. ఇంతటి చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆదివాసీ సమాజం కృతజ్ఞతలు తెలుపుతోందని చెప్పారు. సమ్మక్క--సారలమ్మల ఘన కీర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకెళ్లడంలో ఈ మంత్రివర్గ సమావేశం కీలక మైలురాయిగా నిలుస్తుందని, వారి పోరాటపటిమను దేశానికి చాటుతుందని మడే పూర్ణిమ పేర్కొన్నారు.

# బాపునగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**- తండాలను గ్రామ పంచాయతీలు చేసి,అభివృద్ధి చేసింది కేసీఆర్**
**- కాంగ్రెస్ ప్రభుత్వం తండాలలో చేసిన అభివృద్ధి శూన్యం.**
**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..**





మేకార్తి దినపత్రిక జనవరి 17
చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాపునగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి కావలసిన బీటీ రోడ్లను నేను మంజూరుచేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే తన సొంత కాంట్రాక్టు ఏజెన్సీ కోసం రోడ్లను రద్దు చేసినాడు. నిధులను పోగేసుకుని పెద్ద రోడ్లుగా మార్చుకున్నాడు, చెన్నారావుపేట మండలంలోని ప్రతి తండా,గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేగా నేను కృషి చేశాను, తండాలలో ఐక్యంగా ఉన్న గిరిజనులను రాజకీయాల పేరుతో విడగొట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తండాలలో చేసిన అభివృద్ధి శూన్యం. మార్పు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాల పేరుతో గిరిజనులను యువకులను మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఒక్క ఉద్యోగాన్ని కూడా గిరిజనులకు ప్రత్యేకంగా ఇవ్వలేకపోయింది..రెండు సంవత్సరాలలో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుంది తండాలను నేనే అభివృద్ధి చేస్తాను.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న .మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య.సొసైటీ చైర్మన్ మురహరి రవి.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి.మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్. మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్. మండల సీనియర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి. ములుక సాంబయ్య కవి. మాజీ సర్పంచ్ మంగమ్మ మేగ్య నాయక్ .గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న. మండల ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు మాజీ సర్పంచ్లు.బాపునగర్ గ్రామ ప్రజలు మహిళలు నాయకులు రాజేందర్ నవీన్,వార్డు మెంబర్లు బాధావత్ భాస్కర్, బాదావత్ రాజి, భూక్య శారద రాజు, బోడ నరేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు.కార్యకర్తలు ముఖ్య పార్టీ నాయకులు.విద్యా కమిటీ చైర్మన్ లు గిరిజన నాయకులు. యూత్ నాయకులు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మేకార్తి దినపత్రిక జనవరి 17
శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరవీరుల భవనం యందు వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు, విశ్రాంతి, వినోదం మరియు భద్రత కల్పించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు.వయో వృద్ధులు సమాజంలో గౌరవంగా, ఆనందంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల శిక్షణను విజయవంతం చేయాలి

**- టీజీఆర్డీ జేడీ ఎస్. ప్రసూన రాణి**



మేకార్తి దినపత్రిక జనవరి 17
జిల్లాలో నిర్వహిస్తున్న నూతన సర్పంచుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని టీఓటీలు, ఎంపీడీఓలు, పంచాయితీ రాజ్ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ (టీజీఆర్డీ) జాయింట్ డైరెక్టర్ ఎస్. ప్రసూన రాణి అన్నారు. గంగదేవిపల్లిలోని ట్రైనింగ్ సెంటర్ను జిల్లా అధికారులతో కలిసి శనివారం ఆమె సందర్శించి, శిక్షణ నిర్వహణపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని 11 మండలాల నుంచి 317 మంది సర్పంచులకు నాలుగు విడతల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి కటకం కల్పన తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ప్రసూన రాణి పేర్కొన్నారు. శిక్షణకు 100 శాతం హాజరు ఉండేలా ఎంపీడీపీలు, ఎంపీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రాం రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి కటకం కల్పన, ఎంపీడీఓలు కృష్ణవేణి, టీఓటీలు మాలోత్ శంకర్, లెక్కల అరుంధతి, పాక శ్రీనివాస్, కూచన ప్రకాశ్, చంద్రకాంత్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, సర్పంచ్ కూసం స్వరూప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఘన ముగింపు

**అందరి సహకారంతోనే విజయవంతం: నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు**



మేకార్తి దినపత్రిక జనవరి 17
ఐదు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిశాయి. దేశవ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఆదరణతో ఈ జాతీయ స్థాయి పోటీలు ఖోఖో క్రీడకు కొత్త గుర్తింపునిచ్చాయి. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల నిర్వహణలో అమూల్య సహకారం అందించిన పత్రికా సాహోదరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు అలాగే ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పోటీలకు విశేష ప్రచారం కల్పించి, క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర ప్రశంసనీయం అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, శాంతియుత వాతావరణంలో పోటీలు జరగేందుకు సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి సహకారంతోనే 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా క్రీడల అభివృద్ధికి ఇలానే సహకారం అందించాలని నిర్వాహక కమిటీ ఆకాంక్ష వ్యక్తం చేసింది.

# గ్రామీణ ప్రాంత యువతకు అండగా వుంటా

**చింతలపాడు గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగ యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన నిట్ కన్ స్ట్రక్చన్ అధినేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగోలు శ్రీనివాసరావు**



మేకార్తి దినపత్రిక జనవరి 17
గ్రామీణ ప్రాంత యువతకు అండగా వుంటా చింతలపాడు గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగ యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన నిట్ కన్ స్ట్రక్చన్ అధినేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగోలు శ్రీనివాసరావు గ్రామీణ ప్రాంత యవత క్రీడల లో రాణించి అంతర్జాతీయ స్థాయిలో ఎదగడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నిట్ కన్ స్ట్రక్చన్ అధినేత వైసిపి నాయకులు గంగోలు శ్రీనివాసరావు పేర్కొన్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామం లో గురువారం రాత్రి గంగోలు శ్రీనివాసరావు యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువకులు తీన్మార్ తో బాణా సంచాలతో శ్రీనివాసరావు కు ఘన స్వాగతం పలికారు చింతలపాడు గ్రామం లో భారీ ఊరేగింపు నిర్వహించారు చింతలపాడు గ్రామం లో అంబేద్కర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పలు జాతీయ నాయకుల విగ్రహాలకు శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు యువకులు కేరింతల మధ్య క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీయటానికి క్రికెట్ ఎంతో దోహదం పడుతుందన్నారు. కోడి పందాలు జూదాలు జోలికి వెళ్లకుండా సాంప్రదాయిక ఆటల పై దృష్టి సారించాలని కోరారు గ్రామీణ యువకులకు కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు నిరుద్యోగ సమస్యలతో యువకులు ఇబ్బందులు పడుతున్న పాలకులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు గత ప్రభుత్వం లో వాలంటీర్లు సచివాలయ ఉద్యోగాలు ఇచ్చి యువతీ యువకుల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని 2029 నాటికి జగన్ ప్రభుత్వం రావటం ఖాయమన్నారు ఎంఎల్సి మ్నొండితోక అరుణ్ కుమార్ నందిగామ మాజీ ఎమ్మెల్యే మ్నొండితోక జగన్మోహన్ రావు సహకారం తో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత చేయనున్నట్లు తెలిపారు గ్రామ పెద్ద లు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాసరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పాఠశాలల ముందు మోరీలు వేయించిన ఇండిపెండెంట్ అభ్యర్థి.



మేకార్తి దినపత్రిక జనవరి 17
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో స్థానిక సంస్థల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బొమ్మర నరేందర్ పాఠశాలలకు నీరు వెళ్లకుండా, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం పాఠశాలల ముందు మోరీలు వేయిస్తానని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం తో ఇచ్చే హామీని నెరవేర్చారు, ఈ సందర్భంగా బొమ్మర నరేందర్ మాట్లాడుతూ.. గెలుపు, ఓటములు సహజమని, సమాజ సేవ చేయడంలో ఎల్లవేళలా ముందు ఉంటానని ఆయన అన్నారు, ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకరించిన నరేందర్ కు అభినందనలు తెలిపారు, ప్రజలు,యువకులు గ్రామ అభివృద్ధి కోసం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమీయ, పరికి మధుకర్, ఉపాధ్యాయులు, మరియు పెద్దలు చిరుపాక మొగిలి, బొమ్మర కొమ్మాలు, రెడ్డబోయిన కుమార్ స్వామి, నవీన్ల రవికుమార్, సుమన్, సురేష్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన యాత్రలో సందడి చేసిన లిల్లిపుట్ పాఠశాల విద్యార్థులు




మేకార్తి దినపత్రిక జనవరి 17
లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు శనివారం రోజున విజ్ఞాన యాత్రకు వెళ్లారు ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల అందరూ ఎంతో ఆసక్తిగా విజ్ఞాన యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ అర్బన్ పార్క్ మరియు గుత్ప టెంపుల్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులందరు ఆటపాటలతో సందడి చేశారు అంతేకాకుండా వన భోజన పంక్తిలో అందరి వివిధ రకాల వంటకాలతో ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలోని చిన్నారులందరినీ విజ్ఞాన యాత్రకు తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి యాత్రల వలన విద్యార్థుల్లో మానసిక ఉత్సాహం పెంపొందుతుందని అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వలన విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించవచ్చని మానసికంగా వాళ్లు ధైర్యంగా ఉన్నప్పుడే చదువుల్లో కూడా అంతే ఆసక్తిని కనపరుస్తారని అప్పుడప్పుడు చిన్నారులను ఈ విధంగా తీసుకెళ్లడం వలన వారిలో వివిధ నైపుణ్యాలను పెంపొందించవచ్చు అని తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఈ విధంగా విజ్ఞాన యాత్రలకు తీసుకువెళ్తామని ఈ సందర్భంలో భాగంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండ్ రామకృష్ణ ప్రిన్సిపల్ దాసు పాల్గొన్నారు.

# జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా. అరుణ ఆదేశాల మేరకు



మేకార్తి దినపత్రిక జనవరి 17
శివాజీ నగర్ మహిళా సంఘ సభ్యులకు టీబిపైన అవగాహన కార్యక్రమంత అరుణ టీబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి పట్ల భయపడాల్సిన అవసరం లేదు సకాలంలో మందులు వాడడం వల్ల క్షయ వ్యాధి తగ్గిపోతుంది మరియు పోషకాహారం ద్వారా కూడా టీబి తొందరగా నయం అవుతుందని అన్నారు ఈ సందర్భంగాఅరుణ కోఆర్డినేటర్ మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గుతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకూడద న్నారు. దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా క్షయవ్యాధిని 2030 నాటికి పూర్తిగా నిర్మించాలన్నార క్షయ వ్యాధిగ్రస్తుల దత్తతకు జిల్లాలో దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్స్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్. మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## పూరి-సేతుపతి మూవీ టైటిల్ స్లమ్ డాగ్

విజయ్ సేతుపతి -పూరి జగన్నాథ్ కాంబోలో రానున్న సినిమా టైటిల్ ఖరారయ్యింది. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు. ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు. గతేడాది జులై మొదటివారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి ఐదు నెలల్లోనే కంప్లీట్ చేసేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథానాయికగా నటించారు. టబు (+జీశిబీ), విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్న కథాంశంతో ఈ చిత్రం ముస్తాబైంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.


# 70 ఏళ్ల వయసులో ఇంత ఎనర్జీ ఎక్కడిది ప్రసాదం

**ఓ అభిమాని చిలిపి ..కొంటె ప్రశ్నలతో లేఖ**

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా అభిమానులను కూడా ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చాలా కాలం తర్వాత చిరంజీవి క్లాసిక్ స్టైల్, వింటేజ్ ఛార్మ్‌తో కనిపించడం అభిమానులకు పెద్ద పండుగగా మారింది. ఈ సినిమా విజయోత్సాహం మధ్య ఒక అభిమాని చేసిన ఎమోషనల్ ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ సినిమాలతో తన బాల్యం, యవనాన్ని గుర్తు చేసుకుంటూ ఓ వీరాభిమాని చిరంజీవికి ఓ లేఖ రాశాడు. ఆ లేఖలో చిరంజీవి సినిమాలు తన జీవితానికి ఇచ్చిన ప్రేరణ, కుటుంబంతో కలిసి థియేటర్లలో చూసిన అనుభవాలు, అభిమానిగా ఎదిగిన ప్రయాణాన్ని భావోద్వేగంగా వివరించాడు.

ఓయ్ ప్రసాదు? ఇదుగో నిన్నే..

'నిన్నేనయ్యా ప్రసాదూ. అసలు నువ్వేం చేస్తున్నావో నీకైనా అర్థమవుతుందా? ఏడు పదుల వయసులో జనాలు ఎంఆర్ఐ స్కాన్లు, ఎక్స్ రేలు, రక్త పరీక్షలు, డయాలసిస్ అంటూ డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కాలంలో హుక్కు స్టెప్పు హుక్కు స్టెప్పు అంటూ డ్యాన్సులు వేసి ఎవరిని రెచ్చగొడదామని నీ ప్లాన్. అసలు నాకొకటి అర్థం కాక అడుగుతాను. చిన్నప్పుడు యముడికి మొగుడు పాటను బ్లాక్ అండ్ వైట్ టీవీలో గుడ్లప్పగించి చూస్తుంటే మా నాన్న భుజం మీద చరిచి చెప్పేవాడు ఒంట్లో స్ప్రింగులు ఉన్నోడే చిరంజీవి అని'. అప్పుడర్థమయ్యేది కాదు. చెడ్డీలకు బటన్లు ఊడిపోతే పిన్లు పెట్టుకుని స్కూలుకు పరిగెత్తే మధ్య తరగతి జీవితాల్లో బ్లాక్ టికెట్లు కొనే వైరస్ తెచ్చింది నీ గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలే. క్లాసులో బెంచీల మీద నీ డైలాగులు అప్పజెబుతూ టీచర్ కు దొరికిపోతే వీపు మీద కర్ర దెబ్బలు ఎందుకు నొప్పనిపించలేదో తెలుసా? బోలో బోలో బోలో రాణి క్యా చాహియే అంటూ నువ్వు ఖాకీ కోటుని ఎగరేసి, తిరగేసి డాన్సు చేయడం గుర్తుకు వస్తే మాస్టారి బెత్తం దెబ్బ ఒక లెక్కా' 'సరే చిన్నప్పటి ముచ్చట్లు ఇప్పుడెందుకులే ప్రసాదు విషయానికి వద్దాం. ముందు ఒక మాట చెప్తా గుర్తు పెట్టుకో. నీ మనవళ్లు మనవరాళ్లతో ఆడుకుంటున్న వీడియోలు ఆడియోలు మాకు చూపెట్టకు.




వాళ్ళు నిన్ను తాత అంటే ఒప్పుకునే పరిస్థితిలో మేం లేం. ఎందుకంటే నువ్వు మాకెప్పటికీ కాళీవి, ఆటో జానీవి, రాజువి, ఇప్పుడీ ప్రసాదువి. అంతే నో డిబేట్. శశిరేఖతో ప్రేమలో పడే సీన్లలో నీలో ఆ పెళ్లి కాని కళని మొహంలోకి ఎలా తీసుకొచ్చావో ఎంత రాకెట్ సైన్స్ చదివినవాడైనా చెప్పలేడు. నా పందెం పది వేలు. అమాయకత్వం, తింగరితనం కలగలసి నీ టైమింగ్ లో ప్రేక్షకులు మునకలు వేస్తుంటే ఒక ఇంటెలిజెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇంత సిల్లీగా ఉంటాడానే లాజిక్ మాకెందుకు గుర్తుకు వస్తుంది చెప్పు. గ్రేసుకే బాసులా ఒళ్ళు వయ్యారంగా తిప్పుతూ పక్కన నయనతార ఉన్న సంగతే మర్చిపోయేలా చేస్తే ఇద్దరి మధ్యా వయసు వ్యత్యాసాన్ని ఎలా గుర్తిస్తాం. అంత చిన్న పిల్లలు ఈ పెద్దాయన ప్రసాద్ కొడుకు కూతురాని నా కొడుక్కి అనిపించలేదంటే దాన్ని స్క్రీన్ ప్రెజెన్స్ అనాలా లేక మాస్ భాషలో దొంగ సచ్చినోడు అనాలా నాకైతే అర్థం కాలేదు' అంటూ లేఖను కొనసాగించాడు.



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలో అనిల్ కపూర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్తంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్టాం÷-రగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్.



## సైబర్ క్రైం పోలీసులకు నటి అనసూయ ఫిర్యాదు.. 42మందిపై కేసు నమోదు

సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేడాది డిసెంబర్ 23 నుంచి తనపై ఆన్‌లైన్ వేదికగా వేధింపులు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అశ్లీల వ్యాఖ్యలు, లైంగిక దూషణలు, బెదిరింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్రిమినల్ డిఫమేషన్, సెక్సువల్ హెరాస్‌మెంట్, ఏఐ ఫోర్జరీ వంటి నేరాలు జరిగాయని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. అనసూయ నుంచి వివరాలు తీసుకున్న పోలీసులు మొత్తం 42 మందిపై కేసు నమోదు చేశారు. కొందరు వ్యక్తులు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఖాతాదారులపైనా కేసు నమోదైంది.బొజ్జ సంధ్యారెడ్డి, ప్రియాచౌదరి గోగినేని, పావని, శేఖర్ బాషా, రజనితోపాటు, - కరాటే కల్యాణి, విజయలక్ష్మి, టీవీ యాంకర్ రోహిత్, ఓ ఛానల్ యాంకర్‌పై కేసు నమోదు చేశారు. దుర్గ, టీవీ యాంకర్ మనోజ్, ఇతర టీవీ ఛానళ్లు, ఆన్‌లైన్ మీడియా పేజీలను కూడా ఈ కేసులో చేర్చారు. నిందితుల పేర్లతో పాటు సోషల్ మీడియా లింకులను అనసూయ తన ఫిర్యాదుతో జత చేశారు. సోషల్ మీడియాలో తనపై క్యాంపెయిన్ తరహాలో దాడి జరిగిందని తెలిపారు. ఓ మీడియా ఇంటర్వ్యూలో తన అభిప్రాయం చెప్పిన తర్వాతే వేధింపులు మొదలయ్యాయని వెల్లడించారు.

## దెయ్యాలు - హారర్ కథలంటే భయం!



'ది రాజాసాబ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి దక్కుతున్న ప్రశంసలు తనకెంతో ఆనందాన్నిస్తోంది అంది నటి నిధి అగర్వాల్. ఈ సినిమా కోసం తామంతా మూడేళ్లు కష్టపడ్డామని.. ఆ కష్టానికి ప్రేక్షకులు మంచి ఫలితాన్ని ఇచ్చారని.. ఆరంభంలో దీనికి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఇప్పుడు ప్రతిఒక్కరూ సినిమాని ఆస్వాదిస్తున్నారని తెలిపింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇది ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తున్న నేపథ్యంలో నిధి అగర్వాల్ బుధవారం విలేకర్లతో ముచ్చటించింది.

"దర్శకుడు మారుతి నాకీ కథ వినిపించినప్పుడే ఇది కచ్చితంగా ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుందని అర్థమైంది. అన్ని తాంత్రిక విద్యలు తెలిసి.. సైకలాజికల్‌గా మైండ్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని హీరో దైవికంగా ఎలా ఎదుర్కొన్నాడన్నది మారుతి కొత్తగా చూపించారు. స్క్రిప్ట్ విన్నప్పుడు నాకదే వినూత్నంగా అనిపించింది. దీనికి ముందు నేను చేసిన 'హరి హర వీరమల్లు'లో రాకుమారిగా నటించా. ఈ సినిమాలో బెస్సీ అనే నన్ పాత్ర పోషించా. ఈ పాత్రని నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేశా. అయితే ఒకే సమయంలో అటు పవన్ కల్యాణ్ చిత్రానికి.. ఇటు ప్రభాస్ సినిమాకి పని చేయాల్సి రావడం వల్ల నాకు సరైన నిద్ర కూడా ఉండేది కాదు. ఆ టైమ్‌లో 'రాజాసాబ్' బృందం నాకెంతో సహకరించింది. సెట్‌లో నన్ను బాగా చూసుకునేవాళ్లు. అందుకే ప్రభాస్ కూడా ప్రీరిలీజ్ వేడుకలో 'నిధి అగర్వాల్ అంటే సెట్‌లో అందరికీ ఇష్టమ'ని చెప్పారు".

"ఓ నిర్మాతకు ఎంతో ప్యాషన్ ఉంటేనే ఇంత భారీ బడ్జెట్ సినిమాని నిర్మించడం సాధ్యమవుతుంది. దీనికోసం టి.జి. విశ్వప్రసాద్ ఎక్కడా రాజీ పడలేదు"."నాకు దెయ్యాలు, హారర్ కథలంటే భయం. అందుకే రాత్రి నిద్రపోయేటప్పుడు లైట్స్ వేసుకుని, హనుమాన్ చాలీసా లూప్‌లో వింటూ నిద్రపోతా. ప్రస్తుతం నేను తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తున్నా. తెలుగులో బిజీగా ఉండటం వల్ల హైదరాబాద్‌లోనే ఇల్లు తీసుకున్నా. నేనెక్కడికి వెళ్లినా నాది తెలుగు సినిమా అనే చెప్పుకుంటాను".

## కలసి వచ్చిన సంక్రాంతి సెంటిమెంట్
### అనిల్ రావిపూడి, శర్వానంద్‌లకు పండగే పండగ

సంక్రాంతికి హిట్ కొట్టడం వేరు....అలాంటిది ఆ పండగకు వచ్చిన ప్రతిసారి విజయం అందుకున్నారు హీరో శర్వానంద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి. పొంగల్ రిలీజ్.. అనిల్‌కు సెంటిమెంట్‌గా మారింది. వీలుంటే ప్రతి ఏడాదీ పండగకు వస్తాననంటుంటారు. సంక్రాంతికి వచ్చిన సినిమాలే కాదు అనిల్ తెరకెక్కించిన ఇతర సినిమాలన్నీ హిట్ అయిన సంగతి తెలిసిందే.సంక్రాంతికి తమ సినిమాలను రిలీజ్ చేయాలని ఎంతోమంది మేకర్స్ ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కానీ, అది కొన్నిసార్లు వర్కౌట్ కాదు. దీంతో, కొన్ని సినిమాలు అకస్మాత్తుగా విడుదలవుతుంటాయి. సాధారణ రోజుల్లో పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే.. చిన్న చిత్రాల మేకర్స్ వాటిని విడుదల చేసేందుకు సాహసించరు. పెద్ద పండగకు తప్పని సరిగా ప్రేక్షకులు ఆశీర్వదిస్తారన్న నమ్మకంతో రిలీజ్ చేస్తుంటారు. అలా ఈ ఏడాది విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి సినిమా, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో పాటు శర్వా మూవీ, నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సందడి చేస్తున్నాయి.సంక్రాంతి సందర్భంగా 'ఎక్స్‌ప్రెస్ రాజా'తో 2016లో శర్వా తొలి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ప్రేమించిన అమ్మాయి పెంచుకున్న కుక్క కనిపించకపోవడంతో.. దాన్ని వెతికి పట్టుకునే క్రమంలో హీరోకి ఎలాంటి సంఘటనలు ఎదురయ్యాయి? అన్న పాయింట్‌తో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ ఇది. మరుసటి ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి'తో అంతకుమించిన సక్సెస్ చూశారు శర్వానంద్. కుటుంబ విలువలు గుర్తుచేసేలా సతీశ్ వేగేశ్న తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ ఏడాది 'నారీ నారీ నడుమ మురారి' గా నవ్వులు పంచారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయే యువకుడి కథాంశంతో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్లలో నవ్వులు



పూయిస్తోంది. ఈ మూడు సినిమాలు జనవరి 14న విడుదల కావడం విశేషం.

ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా సినిమాలు చేస్తూ వరుస విజయాలు అందుకుంటున్న దర్శకుడు అనిల్ రావిపూడి. వెంకటేశ్, వరుణ్‌తేజ్ కాంబినేషన్‌లో ఆయన తెరకెక్కించిన 'ఎఫ్ 2' 2019 జనవరి 12న రిలీజైంది. ఈ మూవీ రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. 2020 జనవరి 11న విడుదలైన మహేశ్‌బాబు 'సరిలేరు నీకెవ్వరు' దాదాపు రూ.200 కోట్లు రాబట్టింది. 2025 జనవరి 14న విడుదలైన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఏకంగా రూ.300 కోట్లు వసూలు చేసి, ఈ హీరో- దర్శకుడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నెల 12న విడుదలైన చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్‌గారు' సైతం జోరు ప్రదర్శిస్తోంది. మూడు రోజుల్లోనే రూ.152 కోట్లు కలెక్ట్ చేసింది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com